
రేపటివరకూ
ఆగు!
డా॥ రాగతి రమ
కవితాసంకలనం
BSRaju

# రేపటి వరకూ ఆగు 

డా.రాగతి రమ

(కవితా సంకలనం)



# ముందుమాట

ప్రతి సంవత్సరం ప్రచురించబడే వేలాది పుస్తకాల్లో పాఠకుని మస్తకాన్ని పదును పెట్టేవి కొన్నే ఉంటాయి.అలాంటి అరుదైన పుస్తకాల్లో ఇదొకటి

రేపటి వరకూ ఆగు అనే మకుటంలోనే అంతం కాబోయి అంతలోనే తేరుకునే ఓ జీవితం ఉంది.

క్షణికోద్రేకంలో తీసుకునే తొందరపాటు నిర్ణయానికి ఓ నిలువరింత ఉంది.

నిరాశ నిస్పృహల గాడ నిశీదిలో దూరంగా మెరుస్తూ కొంచెం ఆగు నేనొస్తు.న్నాను అంటూ భరోసాతో మెరుస్తున్న ఓ చిరుదివ్వె ఉంది.

ఒక ఆకర్షణీయమైన జీవితాన్ని ఎన్నడూ విడవనంత విశిష్టమైన వ్యక్తిత్వాన్ని ,సాటిలేని శక్తితోనూ ,స్పష్టతతోనూ ఈ పుస్తకం వెల్లడి చేస్తుంది.

సృష్టిలో మనసున్న ప్రతి జీవిలోనికి ఈ కవియిత్రి పరకాయ ప్రవేశం చేయడం వలన ఆయా భావోద్వేగాలూ ,కన్నీటి కసారాలూ,ఆనందపు పాలపుంతలూ ,కవితా ధోరణిలో మనకి లభించాయి.

అమ్మకి ఆకారం ఉంది కానీ అమ్మ హృదయానికి ఆకారం లేదు.కానీ ప్రేమతో నిండిన ఆ మాతృహృదయానికి ప్రపంచమే మోకరిల్లుతోంది.తల్లిహృదయాన్ని డా.రాగతి రమగారు ఎంతో హృద్యంగా ఈ పుస్తకంలో తెలియజేస్తున్నారు.దగా పడిన తమ్ములారా ఏడవకండేడవకండి అంటూ శ్రీ శ్రీ భరోసా ఇస్తే కలేజా ఉందా నీకు ? మరైతే కష్టాల్ని ఆహ్వానించు.దమ్ముంటే ఎదుర్కో అంటూ మనకి కవయిత్రి వీర గంధంపూస్తారు.

మానవ జీవితంలో బాల్యం కౌమారం,యవ్వనం,మధురాతి మధురమైతే మరి వృద్ధాప్యాన్ని ఎందుకిచ్చావ్. అని మనందరి తరుపునా బగవంతుణ్ణి నిలదీస్తారీమె.

నిజమే కదా హరించుకుపోయిన శక్తియిక్తులు.మసకబారిన కనులు,బోసిపోయిన నోరు ,వంగిపోయిన మేను,కోట్లాది మనవులు,కోట్లాది సంవత్సరాలుగా అనుభవిస్తున్న వృద్దాప్య నరకాన్ని గురించి మనందరి తుపునా వకాల్తా పుచ్చుకుని భగవంతుణ్ణి ప్రశ్నిస్తారీమె.

ఇది పాఠకుల్ని వసపరుచుకునే కవితా సంపుటి.ఎందుకంటే  ప్రతి మనిషిలోనూ నిద్రాణమైన ఆశల్నీ,అనుమానాల్నీ ,కోపాన్నీ ,కోరికల్నీ ఇది మేల్కొలుపుతుంది.ప్రతి రోజూ సంఘం నుంచి మనం కొన్ని అననుకులాలకి,వంచనలకీ ,గురవుతుంటాం.విచిత్రమేమిటంటే ఇంకొడె వడో వచ్చి నీకీ అన్యాయం జరిగింది.ఇది చాలా దారుణం సుమీ .అని చెప్తేనే మనకి కోపం వస్తుంది.ఇక్కడ రమగారు తన కవితా ధోరణిలో అల్లిన కట్న పిశాచాన్ని చదివితేనే గానీ మనకి సదరు కట్న పిశాచుల మీద ఆగ్రహం కలగదు.

నేటి భ్రష్ట రాజకీయాల వల్ల అధిక విధ్యావంతులు ప్రయేజకులయినా ,పూర్ణసుంటలు సభా పూజ్యులైన , ప్రజల జీవన గతులు రూపాయి విలువలా దిగజారిపోయినా ,పేదలు మరింత పేదలయినా ,దానికి ప్రజలే కారణమని ఈ కవియిత్రి నిర్ద్వందంగా,నిర్మొహమాటంగా,ఘంటాపథంగా చెపుతారు.ఔను ,ప్రజల చేత ,ప్రజల కొరకు ,ప్రజల వలన పాలింపబడే ప్రజాస్వామ్య దేశం కదా మనది.

అక్షర సప్తసాగరాల్ని భావ జాల మేరు పర్వతంతో మధిస్తే అందులోంచి పుట్టిన అపురూపమైన అయిదారు వాక్యాల వింత పదార్ధమే కవిత.అనితర సాధ్యమైన ఈ ప్రక్రియని అవలీలగా సాధ్యం చేశారు ఈ పుస్తకంలో డా.రాగతి రమ.అయిదేళ్ళ కొకసారి ప్రతిసారీ ప్రజల్ని మోసం చేసి బోర్డు తిప్పేస్తున్న చిట్‌ఫండ్ కంపెనీలా ,పదే పదే అదేం మోసం చేస్తున్న ఈ దేశ రాజకీయ రాక్షసిని చూపిస్తూ మనకి బహుపరాక్ చెబుతూ ఈ విషయం చెబుతూ ఈ సారయినా ఓటుని సద్వినియేగం చేసుకోమని హెచ్చరిస్తారు.

నిజజీవితంలో సౌమ్యంగా ,అమాయకంగా పసిపాప వ్యనస్తత్వం గోచరమయ్యే ఈమెలో ఇన్ని కవితాక్షారాల అక్షయ తూనీరాలున్నాయా అంటే నమ్మబుద్ధి కాదు.తన కవితా సంకలనంలో డా.రమగారు సృజించని విషయమే ఉండదని మనకి అనిపిస్తుంది. భగవంతుడున్నాడని మూడంగా నమ్మినా ,లేడని కొట్టిపారేసినా,ఉన్నాడో లేడో అని సందిగ్ధమునకు గురి అవుతున్నా,అనేక సందర్భాల్లో మనలో మనమే మౌనంగా మాట్లేడేసుకుంటుంటాం.ఆకతాయిలు దాన్ని గొణుగుడు అని ఎద్దేవా చేస్తుంటారు.మనకి నిజ జీవితంలో తారసపడి భయపెట్టే మనుషుల్ని మనతో ఉంటూ మన మంచితనాన్ని చేతకానితనంగా హేళన చేస్తున్న వ్యక్తుల్ని అడుగడుగునా మనల్ని పనిగట్టుకుని అవమాన పరిచే వాళ్ళని డైరెక్టుగా ఏమీ అనలేక మనకి పనిగట్టుకుని అవమాన పరిచే వాళ్ళని డైరెక్టుగా ఏమీ అనలేక మనకి మనకి దిక్కున్న వాడి దగ్గర కంప్లైంట్ చేస్తాం.ఆ దిక్కున్న వాడే సర్వాంతర్యామి.అమ్మలేకపోయినా ,నాన్నలేకపోయినా నా అన్నవాళ్ళెవరూ దరిదాపుల్లో ఉండీ,లేకున్నా అంతర్యామి మాత్రం అత్యంత సమీపంటో ఉండి మనం చెప్పేది సానుభూతితో వింటాడని ప్రతీ ఒక్కరూ గుర్తించిన సత్యం.

అతనితో మనం నిస్సంకోచంగా,నిర్బయంగా మాట్లాడుతుంటాం.అంతర్యామి కవితలో ఈ విషయాన్ని గుర్తుంచుకుంటాం.

ముల్లు తీయడానికి మన దగ్గర ముల్లు లేకపోయినా వజ్రాన్ని కోయడానికి మనవద్ద మరో వజ్రం లేకున్నా పర్వాలేదు.అంతర్యామి ఉన్నాడుగా అనిపిస్తోంది.

లక్షాదికారైనా లవణమన్నమేగానీ<br>
మెరుగు బంగారమ్ము మింగబోడు

ఈ మాయమేయ ప్రపంచంలో అప్పుడే పుట్టిన పాపకి గత జన్మ గుర్తుండి నడిచే శక్తి గానీ ఉంటే ఈ మనుషుల మధ్య రోడ్డు మీద నడుస్తూ అనుకుంటుంది.

జీవితం క్షణ భంగురం<br>
జీవితం నీటి బుడగ<br>
జీవితం తాత్కాలికం

అలాంటపుడు ఈ స్వార్ధాలు ఈ మోసాలు ఈ ద్వేషాలూ ఈ ఆకృత్యాలూ ఎందుకో.

జవితం అంటే కవితలో<br>
మనకీ విషయం తళుక్కుమంటుంది.

భరతమాత దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల్ని గుర్తు చేసుకుంటుంది. గాంధీజీ,సుభాష్ చంద్రబోస్ ,బాలగంగాధర్ తిలక్ ,భగత్ సింగ్ లాంటి వాళ్ళు మళ్ళీ తన కడుపున పుట్టాలని కోరుకుంటుంది.కానీ భగత్‌సింగ్‌ని స్వాతంత్ర్య సమరయోధుడు కాదని ఉగ్రవాకదని మాత్రమే గుర్తించిన ఈ సోకాల్డ్ ప్రభుత్వాల కళ్ళు తెరిపించి వాళ్ళకి జ్ఞానోదయం కలిచించే వాడొక్కడయినా ఉన్నాడా అనే భరతమాత అన్వేషణ ఫలించే రోజెప్పుడో అంటుంది మరో కవిత.

మనకి నిజజీవితంలో తారసపడే చాలామంది కేస్ట్రాయిల్ ఫేస్(ఆముదం తాగిన ముఖంతో)మూడీగా ఉంటారు.వారికి ఎంతో భాషా పరిజ్ఞానం ఉన్నా అనర్గళంగా మాట్లాడే సత్తా ఉన్నా ఒక్క మంచిమాట కూడా మాట్లాడరు.నోరు విప్పితే చాలు అవతల వాళ్ళ మీద ఒకటే ఏడుపు,తిట్లు ,శాపనార్థాలూనూ.

నిస్తేజం నుండి ఉత్తేజం పొందడానకి
విరక్తి నుండి అనురక్తి  పెంపొందించడానికీ
ప్రతికూలతనుండి అనుకూలతగా మారడానికి
ఒక్క మంచి మాట చెబితే చాలు.అని వాళ్ళకి తెలుసు.అయినా దాన్ని పలకరు.అయినా పలికితే నాకేంటట.అంటూ లాభనష్టాలు చేరీజు వేసుకుంటారు కాని.
వెంటాడి హృదయాన్ని చీల్చేమాట
గుండె లోతుల్ని తూటాలతో తూట్లు పొడిచే మాట.
మాట్లాడ్డంలో మాత్రం వారు ముందు వరుసలోనే ఉంటారు.

మనం అలాంటి వాళ్ళం కాకపోయినా ప్రతిరోజూ ఎంతోమంది ఇలాంటి వాళ్ళు మనకి తారసపడుతూనే ఉంటారు.అలాంటి వారిని
కాలుష్యాన్నంతా కడిగేసే కర్కస హృదయాన్నైనా కరిగించే ఒక చల్లని మాట ముత్యాలమూట పలికించు నీ నోట ఒక్క మంచిమాట అంటూ అభ్యర్ధిస్తుంఓ కవిత
వెన్నెల రేడు కబంద హస్తాల్నుంచి
ప్రేయసీ ప్రియిల రాగ భంధనాల నుండి
కడుపు నిండిన కళారాదకుల అబద్దాల నుండి
కవితని విడిపించి క్రిందకి దించి వాస్తవాలని చూపి
అనుభవించి పలకరించమన్నారు రాగతి రమ.
బండెడు పుస్తకాలతో బాల్యం
ఇంటెడు పనితో బాల్యం
రక్షణ కవచం లేక కామాందుల కౄర కబందాలో చిక్కి గిలగిలలాడిపోతోంది బాల్యం.
అంటూ ఆమె వాస్తవాలని కళ్ళకి చూపిస్తే కళ్ళుండి చూడలేని చెవులుండి వినలేని ,ఉద్రేకం ఉండి ప్రదర్శించలేని జఢులులా ,ముడిరాళ్ళులా మనంఉంటే ఎలా?అంటూ మనకి ఎక్కడో కలుక్కుమనదూ.కొరడాతో కొట్టినట్టు అనిపించదూ? అనాధ కవితలో అదే జరిగింది.ప్రపంచాన్నీ ,దేవుణ్ణి

మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి నిజంగానూ అబద్ధంగానూ ,మంచిగానూ ,చెడ్డగానూ కనబడుతుంటాయి ముళ్ళపూడి వారి జోకులా.

ఆ సినిమాకి హాలు సగం నిండిపోయింది అని ఒకరంటే

అబ్బే సగం ఖాళీగానే ఉంది అని మరొకరు అంటారు.

ఇద్దరు చెప్పేది వాస్తవమే అయినా వారి,వారి దృష్టిని బట్టి వాళ్ళ అభిప్రాయం పోజిటివ్‌గానూ నెగిటివ్ గానూ ఉంటుంది.

యద్భావం తద్భవతి!

కరుణతో ,ప్రేమతో నిండిన మనసుకి జీవితమెక గులాబీ తోటలా కనబుతుంది.వేదనలతో ,వెతలతో.కనారిల్లిపోయే జీవితాల్లో ఒక్కోసారి మనసు కరుణతో అనందంతో నిండిపోయి ఉ ంటుంది.ఎందుకో తెలీదు కానీ ఈ భూమ్మీదకు తనని రానిచ్చినందుకు భగవంతుడికి గొప్ప థేంక్స్ చెప్పాలనిపిస్తుంది.

మనవ జన్మ ఇచ్చినందుకు దేవుడా నీకు నమస్కారం.

పెద్దలను గౌరవించే మనస్సు ఇచ్చినందుకు

చల్లటి గాలినిచ్చే వృక్ష సమూహాలని ఇచ్చినందుకు

బిచ్చగాడికో అయిదు రూపాయిలిచ్చే దయాగుణం ఇచ్చినందుకూ

నిన్ను కష్టకాలంలో ప్రశ్నించకుండా

ఉన్నంతలో తృప్తిగా జీవించే శక్తినిచ్చినందుకు

శతృవునికూడా మిత్రునిగా భావించే బుద్ధి

ప్రసాదించినందుకూ దేవుడా నీకు నమస్కారం అంటాం.

అప్పుడు మన మనసంతా ఏదో తెలియని ఆనందానుబూతితో

నిండిపోయి ఉంటుంది.కానీ దీనికి విరుద్ధంగా జరిగితే దేవుడా నీకో నమస్కారం అంటాం కోపంగా.

యద్భావం తద్భవతి అంటే ఇదే.

స్వాతంత్ర్యం తెచ్చిన వీరులు స్వర్గంలో ఉన్నారు

స్వాతంత్ర్యాన్ని రక్షించే ఉద్యోగులు బికుబిక్కుమంటున్నారు.

పేదవాడు తాగేది ఓదార్పు కోసమైతే

గొప్పవాడు తాగేది స్టేటస్ కోసమా

ఇంధ్ర భవనాల్లో ,ఏ.సి గదుల్లో నోట్ల రాజకీయాలు చేసి దేశ సంపదనంతా స్విస్ బ్యాంకులకు తరలిస్తున్న అభినవ దేశీయ ఘజనీలూ ,ఘోరీలను దిక్కులు పిక్కటిల్లేలా ప్రశ్నిస్తారీ కవియిత్రి.

ఎక్కడరా స్వాతంత్ర్యం ,అంటూ!

చివరిగా ఒక చిన్నమాట.

ఈ సంపుటిలో అంతర్లీనంగా బావోద్వేగాలున్నాయి.కొరడా చణకులూ ,సున్నితంగా గుచ్చే సూదులు,

,గుండెల్ని చీల్చే గునపాలూ ఉన్నాయి.ఆనందలోకాల్లో విహరింపజేయడానికి తీసుకుపోయే విమానాలూ ఉన్నాయి.ఈ దేశ రాజకీయాలకి ,కుహన రాజకీయాలకీ బలైపోతున్న బడుగు బలహీన బ్రతుకులు ఉన్నాయి.వాటి కోసం ధైర్యంగా దిక్కులు మారుమ్రోగేలా ఎదిరించి ప్రశ్నించే ప్రశ్నలు ఉన్నాయి.సమాజంలోని రుగ్మతలని బట్టబయలు చేసే సి,సి కెమెరాలు ఉన్నాయి.సత్యాన్ని సత్యమని చెప్పడానికి ధైర్యం కావాలి. నిప్పు కణికల్లాంటి కఠోర వాస్తవాలని కలంతో ఝుళిపించే సాహసం కావాలి.అలాంటి ధైర్య సాహసాలూ ఈ కవియిత్రికి నిండుగా ఉన్నాయని ఈ కవితా సంపుటిని చదివితే తెలుస్తుంది.
అచట పుట్టిన పుష్పమేదైనా ఘనపరిమళాబరితమ్ము.
అన్నట్టు రాగతి వారి వంశంలో జన్మించిన పండరీబాయి దేశంలో ప్రతిబావంతమైన మహిళా వ్యంగ్య చిత్రకారిణిగా వినుతకెక్కారు.ఇప్పుడు ఆమె సోదరి డా,, రాగతి రమ తన అమూల్యమైన కవితా సౌరభంతో రాష్ట్రంలో అన్ని దిన వార మాస పత్రికల ద్వారా పాఠకుల్ని రంజింపచేస్తున్నారు.ఈ కవితా సంపుటి విజ్ఞులైన పాఠకులకి ఆనందాన్ని పంచుతుందని ఆశిద్దాం.

**బి.ఎస్.రాజు**

కార్టూనిస్ట్

విశాఖపట్నం

# ఇందులో

1)కలియుగ దైవమా
2)రేపటి వరకూ ఆగు
3)అమ్మ హృదయం
4)నాన్నా నువ్వుంటే ఎంత బాగుండునో
5)కలేజా వుందా నీకు
6)నీకు స్వాగతం ఎలా చెప్పాలి
7)ఎందుకు మౌనంగా ఉంటావ్
8)చిన్నతనమా మళ్ళీ ఓ సారి రావూ
9)ప్రభూ వృద్దాప్యాన్ని మనిషికి ఎందుకిచ్చావ్
10)నాలోని వసంతం
11)ఉరి
12)విధి నిధి
13)కట్నపిశాచి
14)ప్రజలు
15)ఓ చెట్టు కథ
16)స్త్రీ మూర్తి
17)కర్మ యోగి
18)జీవన చిత్రం
19)అమ్మా నీకు జోహార్లు
20)కాలమా నీవు కసాయివి కాకుమా
21)అంతర్యామి
22)ఎవరికి నీ ఓటు
23)భారత మాత కోరిక
24)జీవితం అంటే
25)సఖీ ఎప్పుడొస్తావు
26)చాలా కాలమైంది
27)వృద్దాప్యమా ఒ శాపమా
28)సముద్రపు అలను నేను
29)ఒక్క మాట
30)అనాధ

31)ప్రకృతి చెప్పిన పాఠం
32)నేను దేవుడు
33)ఉగాది
34)ఎక్కడరా స్వాతంత్ర్యం
35)వెలుగు నీడ
36)ఉగాది
37)నవ చైతన్య గీతాన్ని పాడుకో
38)మనిషంటే
39)అసలైన వసంతం
40)ఆమె ఎవరు
41)వాడు వీడు
42)ఒక్కడైతే
43)మోస్ట్ వాంటెడ్ పర్సన్
44)జీవితం నాది
45)ఒకే ఒక్క సారి
46)స్నేహ మాధుర్యం
47)నువ్వు అబలవు
48)మనశ్శాంతి
49)ఎవరివైతేనేం
50)పుడమంతా పులకించేలా వర్షించు
51)అన్వేషణ
52)గంగ పుత్రులు
53)ఒసేవ్ ఉగ్రవాదమా
54)రథసారథివి నువ్వే
55)విశాఖ నగరాధీశ్వరా
56)డబ్బు
57)కల్పనా చావ్లా అమర్ రహే
58)వందనం
59)హృదయమా నీకది న్యాయమా
60)సుందర నందన వనం
61)ప్రేమా నీ పేరు మార్చుకో

# ఓ కలియిగ దైవమా

సాయీ శిరిడీ సాయీ

ఓ కలియిగ దైవమా
మాపై కరుణను చూపుమా
కదిలే వూహలలో
నీవే నిండుగా ఉండుమా
ఎన్నో ఎన్నెన్నో కష్టాల్లో
వెన్ను తట్టుతున్నావు.
నీ నామం జపించి నంత
కాంతి హీన బ్రతుకులెల్ల
వెలుగు లీనుతున్నాయి
నీ పవిత్ర చరణాలే
మాకూ చేయూత కాగ
కలలో ఇలలో నీవేమా
దేవుడూ,దేవతా కూడా
ఈజగత్తునంతా నడిపించే
శక్తి స్వరూపా సాయీ
మోసాలూ,ద్వేషాలకూ,
గుణపాఠం చెప్పవా?
అన్నెం పున్నెం ఎరుగని అమాయకులందరనీ
ఆపద పాలవకుండా
ఆదుకొనుము తండ్రీ
అభయహస్తమిచ్చి
గొప్ప శుభంచేకూర్చుముసాయీ
ఓ శిరిడీశా కలియిగ దైవమా

# రేపటి వరకూ ఆగు

రేపటి వరకూ ఆగు
నేటితో సరి అని నిరాశ పెంచుకోకు
ఏమో రేపులో ఏముందో నీకేం తెలుసు
నిరాశతో చెలిమిని వదుల్చుకో
చిగురిస్తుంది మళ్ళీ నీ హృదయ కుసుమం
నాకేది సమానత్వం అంటూ
అరుస్తూ అలసిపోతున్నావా
ఓదార్చుకో లోలోన
కన్నీటి చారికలు వొత్తుకో పైపైన
వెలిగించుకో రేపటికోసం
ఆశా దీపం.
నీకంటే దీనులు
విధి చేతిలో కీలు బొమ్మలు
దారీ తెన్నూ లేని మూగజీవులు
దగా పడిన బ్రతుకులు
కృశిస్తూ నశిస్తూ కూర్చోక
కృషి సలుపుతున్నాయి
నువ్వేమో నాకెందుకు
ఈ జీవితం అంటూ
ఏడుస్తావెందుకు
చూడు చూడు చంద్రునిలో
మచ్చలు చూడు
అందాన్ని తగ్గించగలవా
చూడు చూడు
గలగలపారే సెలయేటిలో
రాళ్ళు చూడు
ప్రవాహాన్ని ఆపగలవా
చూడు రేపటివరకూ చూడు
రేపటికి నీ జీవితం మారవచ్చు
నీ ఆశా జ్యోతి ఒడ్డున చేరవచ్చు
రేపటి వరకూ ఆగు
నేటితో సరి అని నిరాశ పెంచుకోకు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Repati+Varaku+Aagu**

* * *